విశ్వశాంతివారి "హంతకు డెవరు?" లో వి. సరోజాదేవి, ఎం. జి. రామచంద్రన్

హంతకు డెవరు?

విశ్వశాంతివారి "హంతకు డెవరు?" చిత్రం అపరాధపరిశోధక చిత్రమని వేరే చెప్పక్కరలేకుండా ఆ పేరే దాన్ని స్పష్టం చేస్తూవుంది. తీరా చిత్రం ముగిసేవరకు "హంతకు డెవరు?"అనే ప్రశ్నలోనే ప్రేక్షకులనుంటారు.అయినా ఈయనా ఎవరు హంతకుడు అనేఅనుమానాన్ని మధ్యమధ్యకలుగచేసి కథకులుదాన్ని బాగాపోషించారు. ఇలాహత్యలు చేయడంలో ఆ హంతకులు మా మూలుగా వృత్తి రీత్యా దొంగలు. హంతకులు అని చెప్పి చేయకుండా ఆ హత్యలకు హంతకులు కొంత స్వీయకారణాలు కలిగియుండటం కథలో ఒక విశేషం. అది కథకు కొంతవహజత్వాన్ని కల్పించింది.

ఆ రోజున రెండు శవాలు – ఒకటి శ్రీమి. మరొకటి పురుషునిది. ఒక్కరోతిలో హంతకుడు "ఉక్కు లోపిమవిషి" ఉత్తర్వు మేరకు పాతిపెట్టబడినాయి. ఆ సందర్భంగా ఉక్కుడ జరిగిన పర్యవసానంలో మరొక హత్య కూడా జరిగింది.

ఎవరికో వైద్యంచేయటానికి వెళ్ళివస్తున్న డాక్టర్ దండ్రం (ఎం. జి. రామచంద్రన్) ఉక్కుడ ఒకనితో పరిచయ పడ్డాడు. ఈ హంతకులను గురించి అచూకీ తీయడంలో పోలీసులకు సాయపడాలని నిశ్చయించుకొంటాడు. ఈలోగా హత్యచేయబడిన ఇద్దరిలో మూడుపురుషుడు. ఆ పూరిలో దగ్గరికి వచ్చిన విశ్వానందం (ఎం. ఆర్. రాధ) తమ్ముడు. అన్యవిషయంలో తన తమ్ముడు ప్రేమించిన అమ్మాయి తమ అంతస్తుకు తగనిదని, విశ్వానందం అరోజారాత్రి తమ్మునితో చెప్పేశాడు. ఉదయాపోల్లా, తాను ప్రేమించిన యువతితో వెళ్ళిపోతున్నానని తమ్ముడు అన్నకుఒక ఉత్తరం వ్రాసి వుంటాడు. మరి తమ్ముని హత్య జరిగినట్లు విశ్వానందానికి నిజంగా తెలియదా?

విశ్వానందం కూతురుజయలక్ష్మీ(వి. సరోజాదేవి) ఎం. బి. బి. ఎస్ ఆఖరు సంవత్సరం చదువుతూంది. డాక్టర్ దండ్రం, జయలక్ష్మీ ప్రేమించుకొన్నారు. తమ వివాహానికి తల్లిదండ్రులను కూడా జయలక్ష్మీ ఒప్పిస్తుంది.

హంతకులను కనుగొనడంలో పోలీసులకు సాయపడుతున్న డాక్టర్‌ను ఒక కంట చూస్తూ వుండాలని విశ్వానందం అంటాడు. ఈ మాట కాబోయే అల్లుని క్షేమాన్ని కోరినట్టిదో లేక మరొకటో మనకు తెలియదు.....

ఇంతలో విశ్వానందం స్నేహితుడైన రంగస్వామి దాస్యంకులో క్యాషియర్‌గా : ధు (అశోకన్) అనే వ్యక్తి చేరాడు. అతను చేల్లెలు మల్లిక (జెమినీ చంద్రి)పై మనసు పడ్డాడు. విశ్వానందం వారిని తన యింట్లోనే వుండనిచ్చి కావలసినంత డబ్బు యిస్తుంటాడు.

మల్లిక, విశ్వానందం పరస్పరం మాట్లాడుకొంటున్నప్పటికీ మధు తీసి, దాని మూలంగా విశ్వానందాన్ని బాగా బెదరిస్తాడు. జయలక్ష్మిని తనకు యిచ్చేట్లు బలవంతంగా ఒప్పిస్తాడు.

ఈ ప్రయత్నానికి జయలక్ష్మి, ఆమె తల్లి కామాక్షమ్మ (రాజమ్మ) విశ్వానందాన్ని ఎదిరిస్తారు. బలాత్కారంగా వివాహంచేస్తున్న పరిస్థితంగా కామాక్షమ్మ రిపోర్టుపై మధు, విశ్వానందం అరెస్టు అయ్యారు. కాని బెయిల్‌పై విడుదల అయ్యారు.

ఇక డాక్టర్ దండ్రంను తుదముట్టించేందుకు సూటిగా "హంతకుడు" నిద్దరైనవచ్చారు. మరి "హంతకుడెవరు?" దీనికి సమాధానం సినిమా వస్తేనే...

జయలక్ష్మిగా వి. సరోజాదేవి యథాప్రకారం ఒయ్యారాలు ఒలికించింది. విశ్వానందంగా ఎం. ఆర్. రాధ. అలాంటి పాత్రలకు బాగా తగిన వాడనేది నిజమైనా, మరీ గడుసుగా వుండటమే తెలుగువారికి కొంతఅతిగాతోస్తుంది. కాని ఆ పాత్రను అనుమానాస్పదంగా, హాస్యకల్పనలో, కుట్రల కూర్పులో అతని కథదోపాటే.

విశ్వానందం ఆహ్వానంపై ఆయన ఇంటికి వచ్చిన డాక్టర్ దండ్రంపై విద్యుద్దీపాల గుత్తి మీద పడవేయడంలో కథకుడు ఒకసారి ఎలుప్రయోజనాలను పొందిందాడు. ఆ దీపపమాలికి చెందిన విద్యుత్తీగెను ఎలుక కొరకడం సహజఘటనే అయినా, ప్రేక్షకుల్లో చాల అనుమానాలు కలిగించ బడ్డాయి, ఒకరిపై అనుమానాన్ని మరొకరిపై కుదురు కొనేలా చేసింది ఆఘటన. డాక్టర్‌ను రక్షించబోయి అవతల కీడ్చుగా జయలక్ష్మి దండ్రంలు క్రిందపడటం ద్వారా పన్నెప్పుకు పన్నెన్సూ, రొమాన్సుకు రొమాన్సూ రెండూ కలిసివచ్చాయి. ప్రేక్షకులను తికమక పెట్టడంలో అన్నితీరులా కథకులు నేర్చుచూపారు.

తమిళంనుండి అనువాదమైనప్పటికీ కథ రీత్యా కందుచుడ్డివున్న ఈ అనువాద సరిశోధక చిత్రం అనుమానకల్పన బాగానడచింది.

నిర్మాణం : విశ్వశాంతి
నిర్మాత : చెర్లుకూరి శేషగిరిరావు
సంగీతం : కె. వి. మహదేవన్
కథ : దేవర్ ఫిలిమ్సు
మాటలు : మద్దిపట్ల సూరి
పాటలు : వద్దాది
నేపథ్యగానం : జానకి, సుశీల, మాధవపెద్ది, ఘంటసాల.
విడుదల : ప్రీమియర్
నటీనటులు : ఎం. జి. రామచంద్రన్, వి. సరోజాదేవి, అశోకన్, జెమినీచంద్ర ఎం. వి. రాజమ్మ, దేవర్ మొదలగువారు

కుమారి రాణి నృత్యం

ప్రఖ్యాత ఆంధ్ర సినీనటులు శ్రీయుతులు టి. యల్. కాంతారావు, కె. రాజనాలగార్లకు ఏలూరు 'కళాక్షేత్రం' హాల్లో నృత్యధారతి వార్షికోత్సవం సందర్భమున సన్మానం జరిగింది. సన్మానసభకు జిల్లాజడ్జి శ్రీ అప్పలనరసయ్యగారు అధ్యక్షత వహించారు.

సన్మానసభ సందర్భాన నాట్యాచార్య శ్రీ కోరాడ బృందం వారిచే నాట్య ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. నర్తకి నర్తకులు శ్రీ శ్రీ కోరాడ, శ్రీ లక్ష్మణరావు, ఉమా, శ్రీ మణికుమార్, కుమారిరాణి (విశాఖ) కుమారి అన్నపూర్ణ, కుమారికుంచికలని శివతాండవం, దశావతారములు బ్రహ్మోత్సవరాత్రి, తరంగం మొదలైన నాట్య ప్రదర్శనలు నిచ్చారు.

కుమారి కె. రాణి కృష్ణశబ్దం, భామాకలాపం, జానపద నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందింది.

శ్రీ కోరాడ బృందంలో ప్రతిభావిశేషాలు కలిగిన వర్తమానపు కళాకారిణి రాణిరాణింపుగలదని, ప్రదర్శనను తిలకించిన పలువురు ప్రేక్షకులు అభినందించారు.

కుమారి రాణి కోరాడ బృందంలో దేశరక్షణకై పరిహస్తుల్లోని మన సైనికుల విందార్థము రెండుసార్లు లడక్, నీపా, టిబెట్, నేపాల్ ప్రాంతాల్లో ప్రదర్శన లిచ్చింది.

(వి. వి.)

సినిమా

"మూగ మనసులు" రజతోత్సవం

విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, విజయనగరం తిరుపతి, హైద్రాబాద్–ఈ కొమ్మిది కేంద్రాలలోను 25వారాలు ప్రదర్శింపబడి రజతోత్సవాలు పూర్తి అయిన దాబూమూవీస్ వారి "మూగమనసులు" చిత్రానికి హైద్రాబాద్ ఐవంటాటోస్‌లో ఉత్సవం జరిగింది. దీనికి ఆంధ్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించారు.

శ్రీ చంద్రారెడ్డిగారు తమ ప్రసంగంలో, రాజధానిలో దలన చిత్ర పరిశ్రమవిస్తృతికి ప్రయత్నం తీసుకుంటున్నవర్యలను హర్షించారు. అదే సందర్భంలో తెలుగువారి నటనాచాతుర్యం పెరిగిందన్నాడు. అది ఒక విశిష్టతను పొందిందన్నారు. "మూగ మనసులు" చిత్రం అటు పండితులను, ఇటు పామరులను ఉభయులను రంజింపజేసిందన్నారు. నిర్మాతను, దర్శకుణ్ణి యిందుకై అభినందించారు.

ప్రఖ్యాత తెలుగు నటి శ్రీమతి భానుమతి మాట్లాడుతూ మంచి చిత్రాన్ని నిర్మించడంలో తమవంత కాలంలో దక్కగా కృషి చేసిన వారందరినీ ముఖ్యంగా వెంకటరమణ, ఆదార్య అత్రేయ, సంగీత దర్శకుడు మహదేవన్, నటులు నాగేశ్వరరావు, జమున సావిత్రులను అభినందించారు.

తర్వాత సి. నారాయణరెడ్డి, నటుడు జగ్గయ్య ప్రసంగించారు.

సన్మానానికి నటులు నాగేశ్వరరావు గుమ్మడి వెంకటేశ్వరరావు, నాగభూషణం, జమున, సావిత్రి, సూర్యకాంతం, దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుగార్లు కృతజ్ఞత తెలిపారు.

నటి శ్రీ మతి భానుమతి బహుమతి ప్రదానం చేసింది.

అభినవ బసంత్ టాకీస్ యజమాని శ్రీ శ్యాను అయ్యంగార్ వందన సమర్పణ చేశారు.

"మూగమనసులు"లో పల్లెపిల్లల చిలిపి తనాలను చిందించినపిల్లగోరి(జమున)

'నర్తనశాల' రజతోత్సవం

25 వారాలపాటు విశాలాంధ్ర ప్రేక్షకులను సమ్మోహితులను చేసి, అఖిల భారత ద్వితీయ యోగ్యతాపత్రమును పొంది, జకార్తాలో జరిగిన ఆసియా ఆఫ్రికా చలన చిత్రోత్సవానికి వెళ్లిన రాష్ట్రం ఎక్స్పోర్టువారి 'నర్తనశాల' రజతోత్సవం పేర్కొలు ఆగస్టు 22 వ తేదీన మద్రాసులో జరుగబోతున్నవి. ఈ చిత్రము 1963 అక్టోబరు 11వ తేదీన (హైదరాబాద్‌లో 18-10-63 వతేదీన) విడుదలయి, 8-4-64 వ తేదీతో 25 వారములు పూర్తియినవి. రజతోత్సవము అప్పుడే జరుగవలసినది. కాని నిర్మాతలు జకార్తా చలనచిత్రోత్సవములకు, రాష్ట్రపతి బహుమతులను అందుకొనుటకు ఢిల్లీకి వెళ్లుటవలనను ఈ వేడ్కలను వాయిదా వేయవలసివచ్చినది. మద్రాసులో అగస్టు 21 వ తేదీన జరుగు నర్తనశాల రజతోత్సవమునకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించెదరనీ, కేంద్ర, ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి బహుమతి ప్రదానమును గావించెదరనీ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ కూడా పాల్గొంటారనీ తెలుస్తున్నది.

జూలై 31 వ విడుదలయ్యే విజయ్ బ్రీడక్షన్సు వారి "అగ్నిపిడుగు"లో రామారావు, రాజశ్రీ.

రాజలక్ష్మి వారి 'వీరాభిమన్య'

ఆంధ్ర, దాశరథి, సముద్రాల (సీనియర్) నార్ల చిరంజీవిగారలు వ్రాసిన నాలుగు పాటలు రాజలక్ష్మీవారి 'వీరాభిమన్య' పౌరాణికచిత్రం కోసం చిత్రదర్శకులు వి. మధుసూదనరావు రికార్డు చేశారు. ఈ రికార్డింగులో పి. సుశీల, ఘంటసాల, యస్. జానకి తదితరులు పాల్గొన్నారు. ఈ పాటలు అభినవ్యుడు, ఉత్తర మరికొంతమంది నాట్యకారుల మీద చిత్రీకరిస్తారు. సముద్రాల (సీనియర్) స్క్రిప్టు వ్రాశారు.

కృష్ణుడుగా రామారావు, అభిమన్యుడుగా శోభన్‌బాబు, ఉత్తరగా కాంచన, అర్జునుడుగా కాంతారావు, సుభద్రగా యస్. వరలక్ష్మి, ద్రౌపదిగా దేవిక, ధర్మరాజుగా భూపాళ నటిస్తున్నారు.

సంగీతం : కె. వి. మహాదేవన్. ఛాయాగ్రహకుడు: రవికాంత్, కళ: యస్. కృష్ణారావు. నిర్మాతలు : సుందర్‌లాల్ నహతా. డూండీ, విడుదల : రాజశ్రీ.

వర్గమ్ చిత్రవారి 'రుస్తుమ్–ఎ–రోమ్'లో దారాసింగ్, విజయచౌధురి

రుస్తుమ్ - ఎ - రోమ్

తన తండ్రిని వధించి తమ రాజ్యాన్నాక్రమించుకున్న రాజును సంహరించి తిరిగి రాజ్యాన్ని కైవసం చేసుకున్న ఒక వీరుని అద్భుత సాహస ప్రేమగాథ రుస్తుమ్–ఎ–రోమ్. ఈ చిత్రం ఆడుగుపెట్టినా ప్రఖ్యాత ప్రపంచ మల్లయుద్ధ ప్రవీణుడు దారాసింగ్, కింగ్ కాంగ్, మున్నగువారి మల్లయుద్ధ కౌశలం ప్రేక్షకులను అలరిస్తుంది.

ఈ చిత్రాన్ని ఈ నెల 31 వ తేదీన విజయవాడ విజయా టాకీస్‌లో పత్రికల వారికి ప్రత్యేకంగా ప్రదర్శించారు.

సంక్షిప్తంగా ఈ చిత్రంకథ ఇదిః

బాబిలోన్ రాజు సుహేల్ రోమన్ పాత్రమాత్రం మొదలుపెట్టిన తన అధికార ప్రాభవాన్ని విస్తరించుకోవాలని కలలు గంటాడు.

ఈ లక్ష్యసాధనలో ప్రజలు తర్కగా రూమా రాజ్యంపై దండెత్తి దానిని కైవసం చేసుకుంటాడు. ఈ యుద్ధంలో రూమా రాజు మరణిస్తాడు. రాణి తన యిద్దరు తనయులతో అంతఃపురాన్ని వదలి అడవుల్లోకి పారిపోతుంది. దివకాన తనయులకు, తల్లికి కూడా జరగాలని ప్రభవిస్తుంది. పెద్దవాడు శత్రురాజు సేనాధిపతి సంరక్షణలోనూ, చిన్నవాడు బందిపోటు దొంగలపాలవలోనూ పెరుగుతూంటారు.

కన్నబిడ్డలను పోగొట్టుకొన్న దుఃఖార్తితో, రాణి ఆత్మహత్యకు పూనుకొంటూవుండగా ఒకసారువు ఆమె నా ప్రయత్నంనుండి వారించి తనయింటికి కొనవచ్చి తన ఏకైక కవిత్వ శక్తిని పోషణ బాధ్యతను ఆమెకు అప్పగిస్తాడు.

రోజులు గడిచిపోతున్నాయి. రూమా రాజ్యం తిరిగి తన పూర్వ పై భవాన్ని సంతరించుకొనేవిధంగా చేయడానికి పాదువు కృషి చేస్తూవుంటాడు.ఒకకుతంత్రానాన సుహేల్ చేతిలో నిహతుడైన రాజు తప్పిపోయిన ఇద్దరు కుమారులను జోడియా రాజ్యంలో పాదువు చూస్తాడు. వారిని వంతోషానికి అక్కడులేపు. తనలక్ష్యం చేరువైందని సంతసిస్తాడు.

జోడియారాజ్యంలో నిక్షిప్తమైన ఆపారధనరాసులున్నాయి. వీటిని స్వాధీనం చేసుకొనడానికి రాజసుహేల్ తన మంత్రి. మార్పలాన్ని సమీకరిస్తాడు. చివరకు పాదువు సహాయంతో మరణించినరాజు యిద్దరు కుమారులు సుహేల్‌ను వధించి తమ రాజ్యాన్ని తాము కైవసం చేసుకుంటారు. అంతేగాక పెద్దవాడు పిల్లోవస్ జోడియా రాజ్ఞి ప్రేమ పాత్రమాత్రానికి కూడ అధినాయకుడౌతాడు.

కన్నకుమారులను ఎడబాసి కుమిలిపోతున్న తల్లికి తన పుత్రులు లభిస్తారు. తండ్రిని ఎత్తి దానిన తొడియా రాణికి తరలిస్తారు. చివరకు కథ సుఖాంతమవుతుంది. కథానాయకీ నాయకులు అవధిలేని ఆనందంతో ప్రణయ గీతం ఆలాపిస్తారు –

చిత్రంలో ప్రధానంగా కథకంటే మల్లయుద్ధ ప్రదర్శనానికే ప్రాధాన్యం యిచ్చారు.

దారాసింగ్, అకాద్, విజయచౌధరీ,రంజన్ కపూర్ మున్నగువారు ఈ చిత్రంలో ముఖ్య భూమికలను నిర్వహించారు. రాధాకాంత్ దర్శకత్వం వహించారు. సంగీతం సురేష్ కుమార్ కూర్చిన ఈ చిత్రాన్ని యస్. జె. రాజ్‌దేవ్ నిర్మించారు. ఈ చిత్రాన్ని రామకృష్ణ పిలింస్‌వారు జూలై 28 న విడుదల చేయనున్నారు.

హిందీ చిత్రవార్తలు

రాజకపూర్, రాజేంద్రకుమార్, వైజయంతిమాల ప్రధానభూమికలతో, శంకర్–జైకిషన్ సంగీతంతో, 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ఆర్. కె. ఫిలిమ్స్‌వారి 'సంగమ్' ఆగస్టు 8 వ తేదీన ఆంధ్రలో విడుదల కాబోతున్నది. ఈ చిత్రం 4 గంటలపాటు రెండు విరామాలతో ప్రదర్శింపబడుతుంది. ఈ చిత్ర నిర్మాత, దర్శకుడు, ఎడిటర్ రాజకపూర్.

"సంగమ్" చిత్రనిర్మాత రాజ్‌కపూర్ తన తదుపరి చిత్రం 'మేరానామ్ జోకర్' యీ నెలలోనే ప్రారంభిస్తున్నట్లు తెలుస్తోంది. సంగమ్ చిత్రం బరోపా, ఇటలీ, రోమ్ స్విట్జర్లండు, వెనిస్ మొదలగు దేశాలలో చిత్రీకరించిన విదంగానే మేరానామ్ జోకర్ చిత్రమును సోవియట్ దేశాలలో తీయమన్నట్లు తెలుస్తున్నది. ఈ చిత్రమునకు సుమారు కోటి రూపాయలు ఖర్చు కాగలదు.

అంతర్జాతీయ తరహ చిత్రోత్సవంలో అరుదు అవార్డులు పొందిన 'బందినీ' చిత్ర నిర్మాత బిమల్‌రాయ్ వారి నూతన చిత్రం 'దేవదాస్' ఇందు అశోక్ కుమార్, శరత్‌పూర్, మీనా కుమారి, తనూజ, నిరూపారాయ్ మొదలగువారు నటించారు. మ్యూజిక్ యస్. డి. బర్మన్, డైరెక్షన్ బిరేన్ తర్కర్‌లు ఇంటర్నేషనల్ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలకు సిద్ధంగా వున్నది.

ఇరోస్ ఆఫ్రికా పిల్మ్స్ వారి స్టంటు చిత్రం 'మర్డేర్‌మాన్' విడుదలకు సిద్ధంగా వున్నది. ఇందు నటీ నటులు. దరాసింగ్, సుహేల్‌కుమార్, శకీలాబానూ, భూపాలి మొదలగువారు ఆంధ్రలో ఈ చిత్రం డిస్ట్రిబ్యూటర్స్ ఇంటర్నేషనల్ పిక్చర్సువారు.

వర్మ ఫిలిమ్స్ 'బడ్‌తమీజ్' చిత్రం బొంబాయి స్టూడియోలో విరామాలుగా పాగింది. షూటింగులో మిమ్మకపూర్ పాల్గొన్న పన్నివేళలు చిత్రీకరించారు. సాధన, మిమ్మకపూర్‌లు నాయకీ నాయకులుగా నటిస్తున్నారు. ఇతర పాత్రలలో పూర్ణిమ, నాజ్, లక్ష్మీఛాయ, కావేరి, జగదీశ్‌రాజ్, సుందర్‌లు నటిస్తున్నారు. జ్వాలాముఖి వ్రాసిన కథ ఆధారముగా జగదీశ్ కన్వాల్ స్క్రీన్‌ప్లే వ్రాశారు. పాటలు : శైలేంద్రహజ్రత్ సంగీతం : శంకర్, జైకిషన్.

గంగాచిత్రవారి బాంబాయ్ సూరజ్, షూటింగ్ బొంబాయి శ్రీ సౌండ్‌స్టూడియోలో గత బుధవారంనాటికి పెర్యాలు పూర్తయింది. వచ్చే రీళ్లు తయారయినట్లు తెలియవస్తోంది. అశోక్‌కుమార్, ధర్మేంద్ర, విరూపారాయ్, తనూజ, తరుణ్‌బోస్,జానీవాకర్ నటిస్తున్నారు. రచయిత, నిర్మాత,దర్శకుడు దులాల్ గుహ. పాటలు శైలేంద్ర సంగీతం : సలిల్ చౌధరి.

నిర్మాత, దర్శకుడు వి. శాంతారాం తన మధ్యనే వదిలోజల షూటింగ్ బొంబాయి రాజ్‌కమల్ కళామందిర్ స్టూడియోలో పూర్తి చేశారు. షూటింగులో ప్రధాన పాత్రధారులు రాజశ్రీ, జితేంద్ర మరియు సురేంద్ర, నానా పటేకర్, సి. హెచ్. ఆత్మల పాల్గొన్నారు. చిత్రంపేరు 'గీత్ గాయా పత్థరోనే' చిత్ర నిర్మాణం ఆగస్టు నెలాఖరుకు పూర్తికాగలదు.

'సంగమ్'లో రాధగా వైజయంతిమాల

చిన్నకథ

శ్రమ నిష్ఫలమై...

శ్రీ బొల్లిముంత నాగేశ్వరరావు

సంక్రాంతి పండుగ ఇక ఐదు రోజులే ఉంది!

పక్కచిక్కిన తమ యజమాని ప్రతిదిందా గా ఉన్న దున్న పోతు దొరొప్పు రూపోజాతరా, పునికట్టిన కళ్ళనుండి నీటిబిందువులు రాలుస్తూ బందిని ఈడుస్తునాయి. అని అనంద నిస్పాలా.....

అవును మరి...తమ యజమాని, తాము శ్రమ నేటికి ఫలంగా మారింది. అందుకే ఆ పశువులు ఆనందాన్ని వ్యక్తంచేస్తూ తమ యజమాని స్వంతమైన అర ఎకరంలో నుండిన ఆ పచిలస్తాం వద్ద ధాన్యాన్ని శ్రమకు లెక్కచేయకుండా ఇటికి చేరవేస్తున్నాయి

తొట్లో కూర్చుని అనిలిస్తున్న కనకయ్య దుకో అవుడపుడు బయపుగా విట్టూర్పు తున్నాడు. దానికి కారణం అతని మనస్సులో జరిగే ఆవేదనాపూరిత ఆలోచనల సంపూర్ణ కావచ్చు!

ఏది ఎలా ఉన్నా తమ యజమానితోతప్ప బయటి ప్రపంచంతో తమకు పనిలేనట్లు తలలు క్రిందికివంచి బలవంతంగా బందిని లాగుతున్నాయ్ దున్నపోతులు.

ఎడుగా అల్లంతదూరంలో శ్రీధరరావు గారి గిత్తలు మువ్వల చప్పిడిచేస్తూ బందిని వేగంగా లాక్కొస్తున్నాయ్. అధ్వని విన్న దున్నపోతులు కలవారికోడలు పెట్టుకొన్నకొసుల వేడుచూసి నునుపీగుపోడ ఓ సామాన్య పేదయువతిలా తలలు మరింత క్రిందకు వంచాయి. ముందుగా గిత్తల త్రాళ్ళు పట్టుకొని పరుగెత్తుకు వస్తున్నాడు జీతగాడు. తొట్లో గంభీరంగా. తానే ప్రపంచం ప్రపంచమే తానుకొని తానెదుటనుకు చుట్టూతొట్లో పెట్టుకొని ఆకాశ కేసి పొగవదులుతున్న శ్రీ ధరరావు గారిని చూసేసరికి కనకయ్య మనసు ఎందుకో కకుళ్ళుమంది!

శ్రీధరరావు బందిని చేదువు ఆవుతున్నకొద్దీ కనకయ్య తన యాదార్థస్థితిలోకి జారిపోతున్న వాడిలా కనిపించాడు. తన దున్నపోతుల బందిని పశాలంగా ఉన్న ఆ దొంకలో ఒక పక్కన పోనిచ్చాడు. అది గమనించి శ్రీధరరావు జీతగానితో బందిని ఆపమన్నాడు.

"ఓ... కనకయ్యా! ఈయేడు నీచేను బాగానే రాలి దిలే" అన్నాడు. చుట్ట కాలుకు కాలిన మసి రాయుతూ శ్రీధరరావు.

"అ...ఏంవ ఉరెడి. మా మూలుగా యేటా ఎంచే పంటేగా" సగం ముడుచుకుపోయి జవాబిచ్చాడు కనకయ్య.

"ఏమా పేచు. ఈ యేడు పేరు లేవయ్యా! ఏది ఎలా ఉన్నా ముందు వసిలించావు. మా పింకా ఒక దరికి తెమలేచేసు. పైన మబ్బులు దిట్టంగా చేస్తున్నయ్. వాన కురిస్తే ఉంటుంది మా గతి!" అంటూ విదునవ్వు ప్రదర్శించాడు.

"ఇది నడుగా మనుకులే గాని వర్షం రాదు లెడి" అన్నాడు కనకయ్య.

"వరే...మరి తాయేదన్నా ఆ బాకీ తీరుస్తావా లేదా! అసలు అంతా కూర్చుంది వడ్డీ మనం అలస్యం చేశామని పడీ పెరగటం మానడుగా! కాలు గడిచిన కొద్దీ వీ రోటి వాడికి భారం తప్పితే మరేం లాభులేదు." అంటూ కనకయ్య మంక ఓరగా చూశాడు శ్రీ ధరరావు.

తయవడుతున్న కాలు శ్రీధరరావు నోటి మంచి పడనేవరిండి. కనకయ్య తికమక పడ్డాడు.

"ఈ యేటికి ఆగండి. దేవుడు దల్లగా చూస్తే వచ్చే ఏటికి మొత్తంగా తీరుస్తాను" వచ్చీరాని మాటలతో ఇవాటు చెప్పాడు కనకయ్యా.

"అమ్మమ్మ! అలా కుదరదు. నాకుఅవసరం నాన ఇబ్బందులు తగిలినయ్! మనిషికి కాదు విలువ! మాటకు కనకయ్యా" అని జీరగాలి వైపు ఊరికిగోసీరా ఎడ్లని'అంటూ చుట్టవంకకిరిగిన ఉమ్మిని తుడుక్కున్న ఊరుకు శ్రీధరరావు.

కనకయ్య గ్రద్దముందు గువ్వలా "నేచేది ఏమీలేక అలానే నిశ్శబ్దుడై కాస్సేపటి వరకూ దున్నపోతుల్ని అదిలించటమే మర్చిపోయాడు.

తన కుమార్తె పెండ్లికి తీసుకున్న మాట యాభై రూపాయలు ఈ నాటికి రెట్టింపై కూర్చున్నాయి! ఇప్పటివరకూ ఏదేదో చెప్పేశాడు శ్రీధరరావు. ఈయేడు మంచి పట్టు పట్టేట్టు కనిపిస్తున్నాడు. చివరికి అనకలనిపి మాట కూడా అన్నాడు.

తన అర ఎకరంలో పండిన పంటంతా అమ్మితే అయిన బాకీ మొత్తం తీర్చాలన్నా దాలదు. ఆ పంటంతా అమ్మి ముందు తానుఏమి చేయాలో తెమలలేదు కనకయ్యకు.

"మనిషికి కాదువిలువ మాటకు కనకయ్యా!" అన్న శ్రీధరరావు కనకయ్య మనసులో మరోసారి గిర్రున తిరిగాడు.

దున్నపోతుల బందిని దారినపడి కొంత దూరం నడిచింది.

ఎదుగా కామయ్య శెట్టి ఇంటి అంచు కండువా వేసుకొని పంగనామాలు చక్కగా తీర్చిదిద్ది తానీగా నడుస్తూ వస్తున్నాడు. బారీ విగ్రహం! కుందలాంటి దొర, దొరను చూసి భయపడి చిన్నదిగా కనిపిస్తున్న బుర్ర గల కామయ్య శెట్టిని చూసేసరికి కనకయ్య ఎందుకో కదిరిపోయాడు.

బందిని సమీపించిన కామయ్యశెట్టి"కనకయ్య అనుకుంటాన,ఈ సంవత్సరము నీ చేను కలే బాగా పండిందనుకుంటాను. మా బోటి వారి చేతిలో అరు ఎకరాలు ఉన్నా నీ చేతిలోని అర ఎకరానికి సమానంకాదనుకో, మొన్న నేను కరణంగారి మాణ్యాలు రెండు ఎకరాలు కొంటే అది ఈ యేడాది సరిగా పండక పదం కాలు వేసిందనుకో..." అంటూ కామయ్య శెట్టి మాట్లాడుతుంటే కనకయ్య బంది అనిః

"మీదే ఏమిటి లెండి. ఈ యేడు అనుకోని వర్షాలవల్ల అందరికీ అదెచ్చే తగిలింది" అన్నాడు కనకయ్యా.

"అయినా ఏం లాభంలేదనుకో. కన్నే యేడాదినుండి నీబోటి రైతుకి కొలు యివ్వకపోతే అది పాడవుతుందనుకో" అన్నాడు శెట్టి తన మామూలుప్రకారం ప్రతిమాట చివర అనుకో...అనుకో అనే ఊతపదం తగిలించి.

ఇన్నాళ్ళ ఆ పరణంగారి మాణ్యాలు నూర్చివసుకుంటానో అన్నాడు కనకయ్య.

"అ...ఎవరే ..మరే...నూర్చివేసనుకో. సరేగాని ఆకొట్టో బాకీ దెబ్బైరూపాయలు దాకా దేకిస్తే అది తీరిస్తేనేగాని నీకు మరం అమువు ముట్టదనుకో" అన్నారు శెట్టి గంభీరంగా

"కాస్త ఓపిక పట్టండి. ఓబిదా... నెలల తర్వాత తీర్చుతాను" కనకయ్య దీనంగా సమాధానం చెప్పాడు.

ఆ మిటి కనకయ్యా! విన్నుచూళా నేను బాకీ పెట్టింది నీరోజు మందిదనాన్ని చూసి ననుకో" అంటూ ముందుగేశాడు కామయ్య. మూలిగే నక్కమీద తాటికాయ పడినంత పని అయ్యింది కనకయ్యకు.

దున్న పోతుల బందీ కదలింది. కనకయ్య మనసులో కామయ్య శెట్టి మెదల సాగాడు.

పెనర పునుగులు అమ్ముకుంటూ వృద్ధాప్యంలో ఉన్న అమ్మ, నాన్న, ఓతమ్మునితో తమ గ్రామం చేరాడు కామయ్యశెట్టి. వంటి నిండా తామరపొడ వుండేది.మొదటలో అతని ఆనారోగ్యాన్నిచూసి ఎవ్వరూ పునుగులు కూడా కొనలేదు. అదేమి అదృష్టమోగాని తమగ్రామం నీళ్ళు తగలగానే తామరంతా క్రుళ్ళు లా రాలిపోయింది.

తర్వాత కాలంలో తనలాంటి అక్రాళ్ళ పరసనచేరి చాలా చనువుగా మాట్లాడటం మొదలుపెట్టాడు. అపుడు ఎంతో ఆప్తమిత్రుడి లాగా మాట్లాడేవాడు.

చివరికి అతని వివాహవిషయంలో తానెంత సాయం చేశాడు. ఊరిమీద తిరిగి చందాలు పోగుచేసి ప్రక్కఊరిలో ఉన్న ఓ పేదింటి కోమటి పిల్లను పెళ్ళి చేశాడు. ఆ పెళ్ళి జరిగిన సంవత్సరమే కామయ్య శెట్టి అమ్మ, నాన్న అనుకొన్నారు. అమ్మదనిపోతే తనకు ఖర్చు లెక్కువ. ఈ యేడాది ఊరిలో ఉన్న చిల్లరదుకాణాలన్నా ఒకదరికి శేల్చి, శ్రీధరరావుకు – కామయ్యశెట్టికి ఏదో విధంగా అగమని చెప్పుదామనుకున్నారు కనకయ్యా!

పేదవారు తలచినట్లు కాలం కలవదనాడు!

కనకయ్య పదేళ్ళ కుమార్తు బందికి ఎడుగా పరుగెత్తుకొని వస్తున్నాడు. గ్రామంలో అది వహజమే. ఏదన్నా బందిపోతుంటే పిల్లలు నవ్వుతూ, కేరింతలుకొడుతూ అటాండెక్కే కొత్త కాస్తదూరంపోయిన తర్వాత దిగి మరల ఎక్కడికో తెలియకుండా పరుగెత్తుతారు.

కాని కనకయ్య కొడుకులో ఆ ఉత్సాహమే లేదు. కట్టుకొన్నలాగు క్రింకికి జారుతుంటే రెండు చేతులతో పట్టుకొని అలాగే పరుగెత్తుకొని వస్తున్నాడు.

వదిగాలందూరాన ఉండగనేమ్మోయ్" అంటూ కేక వేశాడు.

"ఏమిటి బాబూ! ఆతురతగా వస్తున్నావు కనకయ్యా.

"మరే... మరే... అయ్యమ్మే ఒ అక్కే అయ్యమ్మే... సచ్చిపో యిం ది" అన్నాడు కొండలూదిన లాగున మొలత్రాడులో ప్రాణి పెడుకూ.

'అ...' అంటూ కనకయ్య నోరుతెరిచాడు. ఒక్కసారి వాడిన తోటకూర కాడలాగా వంగిపోయాడు. దున్నపోతుల బందీ కదులుస్తూనే ఉంది. కనకయ్య కళ్ళముందీ ఎక్కడో దాగిన పిడుగు ఆ మానిన గడ్డపీడుగా క్రిందకు జారాయి!

చుట్టూతున్న ప్రపంచాన్నే మర్చిపోయాడు. హృదయంనుండి పొంగివచ్చే దుఃఖాన్ని ఆ